గ్రామాల్లో వసతుల కల్పనకు కృషి

మల్లాపూర్, నవంబర్ 29: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు తన వంతు కృషి చేస్తానని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు తెలిపారు. మండలంలోని చిట్టాపూర్, గుండంపల్లి, సాతారం, రేగుంట, గొర్రెపల్లి, మల్లాపూర్ గ్రామాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా నర్సింగరావు మాట్లాడుతూ, గ్రామాల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, లింక్ రోడ్లు, లో లెవల్ బ్రిడ్జిల నిర్మాణానికి ఇప్పటికే రూ. 10 కోట్లకుపైగా మంజూరైనట్లు తెలిపారు. అనంతరం గుండంపల్లిలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అంతడ్పుల పుష్పలతతో కలిసి అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. అలాగే, మండల కేంద్రంలోని మార్కెట్ యార్డును పరిశీలించారు. కార్యక్రమంలో నాయకులు ఎలాల జలపతిరెడ్డి, పూండ్ర శ్రీనివాస్‌రెడ్డి, నల్ల బాపురెడ్డి, అంతడ్పుల నర్సయ్య, నల్ల రాజన్న, డైరెక్టర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుధ్య పనుల పరిశీలన

పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న కమిషనర్ మోహన్

మెట్‌పల్లి, నవంబర్ 29: పట్టణంలో శుక్రవారం మున్సిపల్ ఆధ్వర్యంలో డ్రైడే నిర్వహించారు. 19వ వార్డులో చేపట్టిన పారిశుధ్య పనులను మున్సిపల్ కమిషనర్ మోహన్ పరిశీలించారు. ప్రజలు ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, మురుగు నీరు నిలిచి ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఇక్కడ ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ రత్నాకర్, ఆర్ఐ అక్షయ్, టీపీవో రాజేంద్రప్రసాద్, ఏఈ విష్ణు సిబ్బంది ముజీబ్, నిజాం, అశోక్, నరేశ్ ఉన్నారు.

ఉచిత నేత్ర వైద్య శిబిరానికి స్పందన

గొల్లపల్లి, నవంబర్ 29: మండలంలోని భీమ్‌రాజ్‌పల్లిలో గొల్లపల్లి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్కు కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రేకుర్తి కంటి దవాఖాన చైర్మన్ లయన్ కొండ వేణుమూర్తి, వైస్ చైర్మన్ లయన్ చిదుర సురేశ్ సహకారంతో నిర్వహించిన ఉచిత నేత్ర వైద్య శిబిరానికి స్పందన వచ్చింది. 70 మందికి పరీక్షలు చేశారు. శస్త్ర చికిత్స అవసరమైన 30 మందిని రేకుర్తి కంటి దవాఖానకు బస్సులో తరలించారు. కార్యక్రమంలో క్లబ్ సభ్యులు బొమ్మెన కుమార్, సాయిని నరహరి, మహాంకాళి చంద్రశేఖర్, తాడూరి సత్యనారాయణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

'మాలల సింహగర్జన' పోస్టర్ ఆవిష్కరణ

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న మాల సంఘం సభ్యులు

మెట్‌పల్లి రూరల్, నవంబర్ 29: హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్‌లో డిసెంబర్ ఒకటిన నిర్వహించే 'మాలల సింహగర్జన' సభకు సంబంధించిన పోస్టర్‌ను ఆత్మకూర్ గ్రామంలో మాల సంఘం నాయకులు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు నేరెళ్ల శ్రీనివాస్, లక్ష్మణ్, సృజన్, రాజశేఖర్, సుమన్, రమేశ్, చంద్రమోహన్, ప్రభాకర్, మురళి, గంగారాం, పొట్ట రమేశ్, రాకేశ్, రుషి, రాజేశ్, చిన్నసర్సయ్య పాల్గొన్నారు.

గ్రామాల్లో డ్రై డే

కోరుట్ల రూరల్, నవంబర్ 29: మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం డ్రై డే నిర్వహించారు. పారిశుధ్య కార్మికులు మురుగు కాలువలను శుభ్రం చేసి, పిచ్చిమొక్కలను తొలగించారు. చెత్తాచెదారం డంపింగ్ యార్డుకు తరలించారు. ఇంటితో పాటు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని గ్రామస్తులకు సూచించారు. కార్యదర్శులు, పారిశుధ్య సిబ్బంది, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

భగవద్గీత కంఠస్థ పోటీలు

కోరుట్ల, నవంబర్ 29: పట్టణంలోని బాలికల ఉన్నత పాఠశాలలో శుక్రవారం టీటీడీ, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఆధ్వర్యంలో భగవద్గీత శ్లోక కంఠస్థ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో 300 మంది విద్యార్థులు పాల్గొనగా, విజేతలకు నిర్వాహకులు ప్రశంసాపత్రాలు, బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కృష్ణమోహన్‌రావు, మండల విద్యాధికారి నరేశం, టీటీడీ ధర్మాచార్యుడు మంచాల జగన్, నిర్వాహకుడు రామిరెడ్డి కృష్ణమూర్తి పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

కోరుట్ల, నవంబర్ 29: పట్టణంలోని సరస్వతీ శిశు మందిర్ పాఠశాలలో తేజ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సఖీ సెంటర్ అడ్మినిస్ట్రేటర్ లావణ్య శుక్రవారం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, విద్యార్థులు సెల్‌ఫోన్, మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని సూచించారు. అనంతరం షీటీమ్స్, సఖీ, తేజ సభ్యులను పాఠశాల నిర్వాహకులు సన్మానించారు. పాఠశాల నిర్వాహకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

జగిత్యాల, నవంబర్ 29: జిల్లా కేంద్రంలోని నివాసంలో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి శుక్రవారం జగిత్యాల నియోజకవర్గంలోని పలువురు లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గోదాముల నిర్మాణానికి కృషి చేయాలి

మల్యాల, నవంబర్ 29: మల్యాల మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో నాబార్డు నిధులతో గోదాముల నిర్మాణానికి కృషి చేయాలని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ బత్తిని మల్లీశ్వరీ, నాయకులు వినతి పత్రం అందజేశారు. కొడిమ్యాల మండలం తిర్మలాపూర్ రైతువేదిక ఆవరణలోని ఖాళీ స్థలంలో 5000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాము, మల్యాల మండలం రామన్నపేట, మద్దుట్ల గ్రామ సరిహద్దు ఆవరణలోని వరద కాలువ వద్ద 5000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గోదాము నిర్మించాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో నాయకులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, జీవన్‌రెడ్డి, మేన్నేని రాజనర్సింగరావు, ముత్యపు శంకర్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంకు వినతి పత్రం ఇస్తున్న నాయకులు

తెలంగాణ తల్లి విగ్రహానికి పూల మాల వేస్తున్న దీక్షా దివస్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ ఎండీ సలీం, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు విద్యాసాగర్ రావు, ఎమ్మెల్యే సంజయ్ కల్వకుంట్ల, తదితరులు

దీక్షా దివస్.. సూపర్ సక్సెస్

- భారీగా తరలివచ్చిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

జగిత్యాలలో శుక్రవారం నిర్వహించిన దీక్షా దివస్ సభ సక్సెస్ అయింది. తెలంగాణ ఉద్యమానికి ఊపిరిలూదిన నవంబర్ 29, 2009 కేసీఆర్ ఆమరణ దీక్ష చేపట్టిన రోజుకు గుర్తుగా జగిత్యాలలోని బీఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి జిల్లా నుంచి పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. సభలో దీక్షా దివస్ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్సీ ఎండీ సలీం, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు, కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్, జడ్పీ మాజీ చైర్‌పర్సన్ దావ వసంత, తదితరులు చేసిన ప్రసంగం నాయకులు, కార్యకర్తల్లో నూతనోత్సాహాన్ని నింపింది.

-జగిత్యాల, నవంబర్ 29

దీక్షా దివస్ సభకు తరలివచ్చిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు

డాక్యుమెంటరీ చూస్తున్న కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్, బీఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు

సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ

సీఎంఆర్ఎఫ్, కల్యాణలక్ష్మి చెక్కులు అందుకున్న లబ్ధిదారులతో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

సారంగాపూర్, నవంబర్ 29: రైతులను రుణ విముక్తులను చేయడమే ప్రభుత్వ లక్ష్యమని, ఆ దిశగా సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్‌కుమార్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని రైతువేదికలో శుక్రవారం మండలంలోని 47 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు, 14 మందికి కల్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సాంకేతిక కారణాలతో కొంత మంది రైతులకు పంట రుణ మాఫీ కాలేదని, త్వరలోనే మాఫీ చేస్తారని తెలిపారు. బీర్‌పూర్ మండలంలోని రోళ్లవాగు ప్రాజెక్ట్ ఆధునీకరణ పనులు త్వరలోనే పూర్తవుతాయన్నారు. జగిత్యాల నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ జమీర్, మాజీ జడ్పీటీసీ మేడిపెల్లి మనోహర్‌రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్, మాజీ ప్రజాప్రతినిధులు గుర్రాల రాజేందర్ రెడ్డి, జోగినిపెల్లి సుధాకర్ రావు, రామారావు, ఎడమల జయలక్ష్మారెడ్డి, పల్లపు వెంకటేశ్, విండో చైర్మన్ ఏలేటి నర్సింహా రెడ్డి, అర్రె ప్రేమానందం, ఆర్ఐ భాస్కర్ రావు, ఏవో ప్రదీప్ రెడ్డి, ఏఈవో వెంకటేశ్ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి గణిత ప్రతిభా పోటీ పరీక్షకు విద్యార్థుల ఎంపిక

మెట్‌పల్లి రూరల్, నవంబర్ 29: మెట్‌పల్లిలో తెలంగాణ మ్యాథమెటిక్స్ ఫోరం (టీఎమ్ఎఫ్) ఆధ్వర్యంలో శుక్రవారం మండల స్థాయి గణిత ప్రతిభా పోటీ పరీక్ష నిర్వహించినట్లు ఇన్‌చార్జి ఎంఈవో చంద్రశేఖర్ తెలిపారు. మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాలల నుంచి పదో తరగతి విద్యార్థులు 33 మంది హాజరయ్యారు. బీ రోహిణి (జగ్గసాగర్), ఎం నీరజ్ (వెల్లుల్ల), నచికేత్ (పెద్దాపూర్ గురుకులం) ఉత్తమ ప్రతిభ చూపినట్లు పేర్కొన్నారు. వీరితో పాటు 11 మంది విద్యార్థులు ప్రతిభ చూపి జిల్లాస్థాయి పోటీ పరీక్షకు ఎంపికైనట్లు చెప్పారు. ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి జడ్పీహెచ్ఎస్ హెచ్ఎం రాజేందర్‌రావు, టీఎంఎఫ్ మండలాధ్యక్షుడు గణేశ్, ఉపాధ్యక్షుడు రాంమోహన్, ప్రధాన కార్యదర్శి రత్నాకర్, గణితశాస్త్ర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సంచార పుస్తకాలయం

కోరుట్ల, నవంబర్ 29: పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయ సమీపంలో శుక్రవారం నవచేతన విజ్ఞాన సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంచార పుస్తకాలయాన్ని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు ప్రారంభించారు. ఇక్కడ నాయకులు జువ్వాడి కృష్ణారావు, అనిల్, చంద్రశేఖర్, రాంగోపాల్, అలీ, తదితరులున్నారు.

జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలి

పెగడపల్లి, నవంబర్ 29: జిల్లా కేంద్రంలో పోలీస్ శాఖ ప్రధాన కార్యాలయంలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో డిసెంబర్ 11న నిర్వహించే జాబ్ మేళాను నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని ఎస్ఐ రవికిరణ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్యాంకింగ్, ఫార్మసీ, ఐటీ, నాన్ ఐటీ, సెక్యూరిటీ, తదితర కంపెనీల్లో ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని పేర్కొన్నారు. ఆసక్తి గల వారు పోలీస్ శాఖ క్యూఆర్ కోడ్‌లో నమోదు లేదా జిల్లా పోలీస్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. వివరాలకు పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని కోరారు.

అభివృద్ధి పనులు ప్రారంభం

జగిత్యాల, నవంబర్ 29: జగిత్యాల అభివృద్ధికి కట్టుబడి ఉంటానని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని 25, 10వ వార్డుల్లో సీసీ రోడ్డు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన భూమి పూజ చేశారు. అనంతరం పట్టణంలోని కండ్లపల్లి చెరువులో లక్షా 35 వేల చేప పిల్లలను వదిలారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, సీఎం రేవంత్ రెడ్డి సహకారంతో జగిత్యాల అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అడువాల జ్యోతి-లక్ష్మణ్, మున్సిపల్ మాజీ చైర్మన్ గిరి నాగభూషణం, కమిషనర్ చిరంజీవి, కౌన్సిలర్లు ఆరుముల్ల నర్సమ్మ, సిరికొండ భారతి, దుమాల రాజ్‌కుమార్, శ్రీనివాస్ రెడ్డి, తురక రాజిరెడ్డి, నర్సయ్య, రాజేశం, రాకేశ్, కిశోర్, చిరంజీవి, నరేశ్, ఎంపీడీవో రమాదేవి, ఏఈ చరణ్, గంగపుత్ర సంఘం సభ్యులు గుమ్ముల అంజయ్య, కట్లకుంట శంకర్, ఆరుముళ్ల గంగారాం, ఆరుముళ్ల పవన్, రాజ్‌కుమార్, రాజ్‌కుమార్, ప్రభాత్ సింగ్ ఠాగూర్, చిట్ల మనోహర్, క్రాంతి, సతీశ్, దేవేందర్, శంకర్, ఉమెందర్, గుమ్ముల శంకర్, పోచయ్య, గంగరాజం, తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి ప్రసంగాన్ని రైతులు వినాలి

- ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

జగిత్యాల, నవంబర్ 29: ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రసంగాన్ని ప్రతి రైతు వినాలని ప్రభుత్వ విప్, ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కోరారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్‌లో శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. మహబూబ్‌నగర్‌లో రైతు పండుగ సదస్సును పురస్కరించుకొని శనివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రసంగిస్తారని తెలిపారు. జిల్లాలో ఎంపిక చేసిన రైతు వేదికల్లోకి రైతులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి శ్రద్ధగా వినాలని కోరారు. జిల్లాలో రైతులందరికీ పంట రుణమాఫీ అవుతుందని, ఆందోళన చెందవద్దన్నారు. ఈ సమావేశంలో డీఎస్‌వో జితేందర్ రెడ్డి, డీఎంవో జితేందర్, తదితరులు పాల్గొన్నారు.

స్వగ్రామం చేరిన వలసజీవి మృతదేహం

సురేశ్(ఫైల్)

కథలాపూర్, నవంబర్ 29: కథలాపూర్ మండలం భూషణరావుపేట గ్రామానికి చెందిన దీకొండ సురేశ్ (38) సౌదీ అరేబియాలో ఈనెల 16న మృతి చెందగా, మృతదేహం గురువారం ఇంటికి చేరింది. కుటుంబసభ్యులు, గ్రామస్తుల కథనం ప్రకారం... సురేశ్ ఏడాది క్రితం ఉపాధి కోసం సౌదీ అరేబియా దేశం వెళ్లాడు. ఈ క్రమంలో ఈనెల 16న గుండెపోటుకు గురి కావడంతో అక్కడి మిత్రులు దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో మృతిచెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. సురేశ్ మృతదేహం గురువారం ఇంటికి రావడంతో కుటుంబసభ్యులు, బంధువుల రోదనలు మిన్నంటాయి. సురేశ్ అంత్యక్రియలకు మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి, మాజీ జడ్పీటీసీ నాగం భూమయ్య, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎడ్మల వినోద్‌రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ అజీమ్, బీఆర్ఎస్ మండల నాయకులు గుండారపు గంగాధర్, ఆంజనేయులు, మహేందర్‌రెడ్డి, శంకర్ హాజరయ్యారు.

రైతులు విత్తనాలను శుద్ధి చేసుకోవాలి

మేడిపల్లి, నవంబర్ 29: రైతులు విత్తనాలను శుద్ధి చేసుకోవాలని ఏవో షాహిద్ అలీ సూచించారు. మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో శుక్రవారం ఆయన రైతులకు యాసంగిలో సాగు చేసే పంటలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏఈవో, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

ఓపెన్ పది, ఇంటర్ అడ్మిషన్ స్పెషల్ డ్రైవ్

జగిత్యాల రూరల్, నవంబర్ 29: ఓపెన్ స్కూల్ సొసైటీ ద్వారా 2024-25 విద్యా సంవత్సరానికి గానూ పదో తరగతి, ఇంటర్‌లో ప్రవేశానికి డిసెంబర్ 2 నుంచి 11వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఓపెన్ స్కూల్ కరీంనగర్ కో-ఆర్డినేటర్ నాగేశ్వర్ రావు, ఏఐ కో-ఆర్డినేటర్ అనుమల్ల శ్యామ్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి గల విద్యార్థులు అపరాధ రుసుంతో పాటు ఫీజు మీసేవలో చెల్లించి, స్టడీ సర్టిఫికెట్లను అందుబాటులోని సెంటర్‌లో అందించాలని తెలిపారు.

పేద యువతి పెండ్లికి చేయూత

జగిత్యాల టవర్ సర్కిల్, నవంబర్ 29: జిల్లా కేంద్రానికి చెందిన పేద యువతి మండ మానస వివాహం నిశ్చయమైంది. కాగా, సత్యసాయి సేవా సమితి సభ్యుడు కుంకుమళ్ల నరేందర్-అనిత దంపతులు పుస్తె మట్టెలు, పెండ్లి చీర, ఇతర సామగ్రితో పాటు 25 కిలోల బియ్యం అందజేశారు. సత్యసాయి సేవా సమితి సభ్యులు బట్టు రాజేందర్, వంగల లక్ష్మీనారాయణ, సామ సునీల్, పిప్పరి ఆంజనేయులు, రాజశేఖర్, హన్మాండ్లు, శ్రీకాంత్, శ్రీలత, రజిత, లక్ష్మి, సుపద, నాగరాణి, భాగ్యలక్ష్మి, ఇందిర పాల్గొన్నారు.

కాంగ్రెస్ వైఫల్యాలపై తహసీల్దార్‌కు వినతి

వెల్గటూర్, నవంబర్ 29: కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ఎండపల్లి మండల బీజేపీ నాయకులు పేర్కొన్నారు. ఈ మేరకు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఇక్కడ బీజేపీ నాయకులు కొమ్ము రాంబాబు, రావు హనుమంతరావు, పొన్నం నరేశ్, మంచికట్ల రవి, దివాకర్, సాగర్, కిరణ్, సిగిరి ఆనంద్, మూల ప్రశాంత్, రాంచరణ్ తదితరులున్నారు.

స్వయం పాలన దినోత్సవం

వెల్గటూర్, నవంబర్ 29: వెల్గటూర్ ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం విద్యార్థులు స్వయం పాలన దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా వ్యవహరించి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు. ముఖ్య అతిథిగా హాజరైన మండల విద్యాధికారి ప్రభాకర్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు బందెల అనిల్‌కుమార్, ఉపాధ్యాయులు గోనే సత్యం, నరేశ్‌కుమార్, శ్రీనివాస్, రమ్యశ్రీ, శ్రీలత, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

డీఈవోను కలిసిన వ్యాయామ ఉపాధ్యాయులు

డీఈవోకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం నాయకులు

జగిత్యాల రూరల్, నవంబర్ 29: పట్టణంలో డీఈవో రాముని శుక్రవారం వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షుడు విశ్వప్రసాద్, కార్యదర్శి అశోక్, జిల్లా క్రీడల కార్యదర్శి లక్ష్మీరామ్ నాయక్, పీడీలు శ్రీనివాస్, కృష్ణప్రసాద్, అజయ్, భాస్కర్, వేణు, శ్రీను, సత్యం, కోటేశ్వర్ రావు, అరుణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఘాట్ రోడ్డులో ప్రమాదాల నివారణకు ఫ్లెక్సీల ఏర్పాటు

ఘాట్‌రోడ్డులో ప్రమాద సూచికల ఫ్లెక్సీలను ఏర్పాటు చేసిన సీఐ నీలం రవి, ఎస్ నరేశ్‌కుమార్

మల్యాల, నవంబర్ 29: కొండగట్టు అంజన్న ఆలయానికి వెళ్లే ఘాట్ రోడ్డులో వాహనాలు ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు గానూ ఎస్సీ అశోక్‌కుమార్ ఆదేశాల మేరకు మల్యాల సీఐ నీలం రవి, ఎస్ఐ నరేశ్‌కుమార్ నేతృత్వంలో సూచికలతో కూడిన ఫ్లెక్సీలను ఏర్పాటు చేయించారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అంతర్ విశ్వవిద్యాలయ చదరంగ పోటీలకు ఎంపిక

కొత్తపల్లి, నవంబర్ 29 : తమిళనాడు రాష్ట్రంలోని వెలెటెక్ యూనివర్సిటీలో డిసెంబర్ 4 నుంచి 7 వరకు జరిగే అంతర్ విశ్వవిద్యాలయాల చదరంగ పోటీలకు కరీంనగర్ జిల్లా కేంద్రంలోని వివేకానంద డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన ఎంబీఏ ద్వితీయ సంవత్సరం విద్యార్థి టి. క్రాంతికుమార్ ఎంపికయ్యాడు. ఈ సందర్భంగా విద్యార్థిని కరస్పాడెంట్ వీ ఆగంరావు, ప్రిన్సిపాల్, పీడీలు అభినందించారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

కథలాపూర్, నవంబర్ 29: ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంఈవో లోకిని శ్రీనివాస్ సూచించారు. కథలాపూర్ మండల విద్యావనరుల కేంద్రంలో శుక్రవారం ఆయన మధ్యాహ్న భోజన నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఈవో లోకిని శ్రీనివాస్ మాట్లాడుతూ, వంట తయారీకి తాజా కూరగాయలు ఉపయోగించాలన్నారు. విద్యార్థులకు వారానికి మూడు సార్లు కోడిగుడ్లు అందించాలన్నారు. సమావేశంలో సీఆర్పీలు చంద్రశేఖర్, విజయ్, గణేశ్, రాజేందర్, కృష్ణప్రసాద్ పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన డీఏవో

ధాన్యం తేమ శాతాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయాధికారి రామచంద్రం

జగిత్యాల రూరల్, నవంబర్ 29: పొలాస గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం జిల్లా వ్యవసాయాధికారి రామచంద్రం పరిశీలించారు. సన్నరకం ధాన్యం కొనుగోళ్లపై రైతులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వం సన్న వడ్లు క్వింటాలుకు రూ. 500 చొప్పున బోనస్ ఇస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి తిరుపతి నాయక్, ఏఈవో రమ్య, తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బాను సందర్శించిన ఏపీఎం

కస్తూర్బాలో వండినఅన్నం పరిశీలిస్తున్న ఏపీఎం గంగాధర్

జగిత్యాల రూరల్, నవంబర్ 29: దరూర్ క్యాంపులోని కస్తూర్బాను ఏపీఎం గంగాధర్ శుక్రవారం సందర్శించారు. వసతి గృహంలో విద్యార్థులకు పెడుతున్న భోజనం, బియ్యం, పప్పులు, వంట సామగ్రి, రికార్డులను పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్‌వో కవిత, అకౌంటెంట్ వనిత, తదితరులు పాల్గొన్నారు.

సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలి

పూజలు చేస్తున్న సత్యానంద ఆశ్రమం ప్రతినిధి విశోక తీర్థ స్వామి

సారంగాపూర్, నవంబర్ 29: ప్రపంచంలోనే అత్యుత్తమమైన సనాతన ధర్మాన్ని కాపాడుకోవాలని సత్యానంద ఆశ్రమం ప్రతినిధి విశోక తీర్థ స్వామి అన్నారు. బీర్‌పూర్ మండలంలోని లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో శుక్రవారం ఆయన స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అఖండజ్యోతిని వెలిగించి ఉత్సవమూర్తులతో హిందూ చైతన్య మహా పాదయాత్ర నిర్వహించారు. మహాపాదయాత్ర బీర్‌పూర్ నుంచి నర్సింహులపల్లి, తుంగూర్, కొల్వాయి, తాళ్లధర్మారం మీదుగా కమ్మునూర్‌లోని గోదావరి నది వరకు సాగింది. గోదావరి మాతకు చీరే, సారే సమర్పించి హారతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సమరసతా వేదిక రాష్ట్ర కన్వీనర్ అప్పాల ప్రసాద్‌జీ, రాష్ట్ర సహ కార్యదర్శి పుల్లూరి రామారావు, లచ్చన్న, సంపూర్ణాచారి, భూమారెడ్డి, లక్ష్మీనరసింహ స్వామి ఆలయ అర్చకులు వొద్దిపర్తి సంతోషాచార్య, వొద్దిపర్తి మధుకుమార్ ఆచార్య, వొద్దిపర్తి సంతోష్ ఆచార్య, రవితేజ, గడ్డమీది రాంచంద్రం, గర్షకుర్తి రమేశ్, బందెల రాజేశం, తాటి నారాయణ, కడారి లక్ష్మీనారాయణ, బోదనపు రాములు, మెండు గంగాధర్, సత్తన్న, తదితరులు పాల్గొన్నారు.

ఫీడర్ చానెల్ పనుల పరిశీలన

ఫీడర్ చానెల్ పనులను పరిశీలించి వివరాలు తెలుసుకుంటున్న డీఆర్డీవో

సారంగాపూర్, నవంబర్ 29: మండలంలోని కోనాపూర్ గ్రామంలో ఫీడర్ చానల్ పనులను డీఆర్డీవో మదన్‌మోహన్, డీఏవీవో దేవేందర్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. అంచనాలను తయారు చేయాలని సిబ్బందికి సూచించారు. అనంతరం పెంబట్ల దుబ్బ రాజేశ్వర స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకొని, ప్రత్యేక పూజలు చేశారు. ఏపీవో శ్రీలత, కార్యదర్శి తిరుపతి, సీవో కోటిరెడ్డి, రవీందర్, టీఏ